ప్రజాపక్షం
PRAJAPAKSHAM
స్తంభాద్రి భద్రాద్రి
గురువారం | 09 | మే | 2024
పేజీలు 8

## తల్లాడలో నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణాలు



**-కొరవడిన అధికారుల పర్యవేక్షణ**
**-పంచాయితీ ఆదాయానికి గండి**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** తల్లాడ మేజర్ గ్రామ పంచాయితీలో అక్రమ నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి. నిబంధనలను పక్కన పెట్టి బహుళ అంతస్తుల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. గ్రామ పంచాయితీల పరిధిలో జిప్లస్ 2 భవన నిర్మాణాలకే అనుమతులు ఉన్నాయి. కాని బహుళ అంతస్తులు నిర్మిస్తున్న వారు కూడా గ్రామ పంచాయితీ నుంచి అనుమతులు తీసుకోకుండానే పనులు చేపడుతున్నారు. పంచాయితీ అనుమతి

మిగతా 2లో..

# కాంగ్రెస్ రైతు పక్షపాతి



**-ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తాం**
**-రైతులు అధైర్యపడవద్దు**
**-ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి తుమ్మల**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని ఆగస్టు 15 లోపు రుణమాఫీ అమలు చేస్తామని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలోని సంజీవరెడ్డి భవన్‌లో బుధవారం కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఖమ్మం పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డితో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ రైతులు ఎవరు అధైర్యపడవద్దని ఇటీవల కురిసిన వర్షాలతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసేవిధంగా అదేశించడం జరిగిందని మంత్రి తెలిపారు. రాబోయే రోజుల్లో రైతుల పంటలకు ప్రభుత్వం ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లిస్తుందని తెలిపారు. రాబోయే బడ్జెట్ సమావేశం తర్వాత రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా కింద రూ. 15వేలు ఇస్తామని తెలిపారు. ఆగస్టు 15 లోగా హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీని అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్

మిగతా 2లో..

# ఇంకా మూడు రోజులే..



**- సమీపిస్తున్న ఎన్నికల తేది**
**- ప్రచారంతో హడావిడి**
**- ఓటర్లను ప్రసన్నం చేసేందుకు నేతల పడరాని పాట్లు**

**ప్రజాపక్షం/భద్రాచలం :** లోక్‌సభ పోలింగ్ తేది సమీపిస్తున్న కొద్దీ ప్రధాన పార్టీల ప్రచారం మరింత హోరెత్తుతోంది. దీంతో ప్రధాన పార్టీలు ప్రచారంలో మరింత దూకుడు పెంచాయి. పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి కేవలం మూడు రోజులే సమయం ఉండటంతో అభ్యర్థులు ఎండను సైతం లెక్కపెట్టకుండా సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. మహబూబాబాద్ లోక్‌సభ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో గల మండలాలు, ఆయా మున్సిపాలిటీలు, గ్రామాల్లో పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా ఓటర్ల మద్దతు కూడగట్టుకునేందుకు పడరాని పాట్లు పడుతూ వంగివంగి దండాలు పెడుతున్నారు. ప్రధానంగా కాంగ్రెస్, బిజేపి, బిఆర్ఎస్ పార్టీలు నియోజకవర్గాల ఇంచార్జీలతో కలిసి ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. వారికి మద్దతుకు ఎంఎల్‌ఏలు, ఎంఎల్‌సీలు, పార్టీ నేతలు, ఇంచార్జీలు అన్ని ప్రాంతాల్లో ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. ఓటింగ్ తేదీ దగ్గర పడుతుండటయంతో పోలింగ్ బూత్ లెవల్ సమావేశాలు నిర్వహించడంతో పాటు ముఖ్యులతో మాట్లాడుతూ నాయకులు బిజిబిజీగా మారిపోతున్నారు. ఇందులో భాగంగా ఆయా ప్రాంతాల్లో ముఖ్యకార్యకర్తలను రంగంలోనికి దింపి బూత్ పరిధిలో ఓటర్లను ప్రతి రోజు కలిసే విధంగా ప్రణాళికలు రచించారు. వీరితో పాటు కార్మిక సంఘాలు, కుల సంఘాల ఓట్ల కోసం ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు చేస్తూ ఓట్లు రాబట్టుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఎన్నికల సర్వేతో పాటు ఏజెంట్లు ఇచ్చిన నివేదికల ఆధారంగా నజర్ పెడుతూ ఓటర్ల ప్రసన్నత కోసం ప్రయత్నాలు సాగిస్తున్నారు.

**ముగ్గురూ సీనియర్లే ...**

ప్రధాంగా మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్, బిజేపి, బిఆర్ఎస్ తరుపున పోటీలో ఉన్న పోరిక బలరాం నాయక్, ఆజ్మీరా సీతారామ్ నాయక్, మాలోత్ కవిత ముగ్గురూ సీనియర్లే. వీరికి రాజకీయ అనుభవం ఉండటంతో

మిగతా 2లో..

# కాంగ్రెస్ ప్రజలను మోసం చేసింది..

**-కారు గుర్తుకు ఓటేసి గెలిపించండి**
**-ఇంటింటా ప్రచారంలో మాజీ మంత్రి పువ్వాడ**




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో కాంగ్రెస్ పట్ల ప్రజలు అసహనం తో ఉన్నారని ఆయన తెలిపారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఖమ్మం నగరంలోని 23వ డివిజన్ ముస్తఫానగర్‌లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి గడప గడపకు వెళ్లి కరపత్రాలు పంచుతూ

మిగతా 2లో..

# కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత

**-కళ్యాణలక్ష్మి తులం బంగారం రెండు రాలే**
**-నామ గెలుపు కోరుతూ ఎంపి వద్దిరాజు ఇంటింటా ప్రచారం**



**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఐదు నెలల్లోనే కాంగ్రెస్ పాలన పట్ల ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని కాంగ్రెస్ పాలనపై కోపంగా ఉన్నారని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. కాంగ్రెస్ రావడంతోనే కరెంటు పోవడం మొదలైందని తాగేందుకు నీళ్లు కూడా దొరకడం లేదని ఆయన ఆరోపించారు. బుధవారం బుర్హాన్‌పురంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. 51, 52 డివిజన్లలో వందలాది మంది కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటికి తిరిగి కారు గుర్తుకు ఓటేసి ఎంపిగా

మిగతా 2లో..

# ఇంకా మూడు రోజులే..

(మొదటిపేజీ తరువాయి)

పాటు ఎవరికి వారే ప్రచారంలో దూసుకుపోతున్నారు. బహిరంగ సభలను విజయవంతం చేస్తూనే పరిస్థితులను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే బూత్ లెవల్ లెక్కలు దగ్గర పెట్టుకున్న ఎంపి అభ్యర్థులు ఏబూత్‌లో ఎన్నెన్ని ఓట్లు తమకు పడతాయో అనే లెక్కలు వేస్తూ ప్రత్యర్థులు ఎదుర్కుంటూ ఓటర్లను ఏ విధంగా ఆకట్టుకోవాలో లెక్కలు కడుతూ మైండ్ గేమ్‌తో ముందుకు సాగుతున్నారు.

**ఇంకా మూడు రోజులే గడువు...**

పార్లమెంట్ అభ్యర్థికి ఓటు వేసేందుకు ఇంకా మూడు రోజులు మాత్రమే గడువు ఉంది. ఈనెల 13న లోక్‌సభకు ఓట్లు వేయాల్సి ఉండటంతో ప్రచారంలో అభ్యర్థులతో పాటు నాయకులు దూకుడు పెంచారు. ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం 11వ తేది (శనివారం) సాయంత్రం 5 గం. వరకు మాత్రమే ప్రచారం చేసుకునేందుకు అనుమతులు ఉన్నాయి. దీంతో ఆయా పార్టీలు మిగిలున్న కొద్దిపాటి సమయాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా బృంధాల వారీగా కార్యకర్తలను సిద్ధం చేసి ఆయా కాలనీల్లో వారివారి పార్టీ జెండాలు ఇచ్చి తిప్పుతూ ఇంటింటికీ స్టిక్కర్లు అంటించడంతో పాటు కరపత్రాలను అందజేస్తున్నారు. ఏడు నియోజకవర్గాల పరిధిలోని ప్రతీ గ్రామంలోనూ ప్రచారం సాగే విధంగా అభ్యర్థులతో పాటు ఇంచార్జీలు దృష్టి సారించారు.

**పోలింగ్ బూత్‌లపై నజర్...**

మండల, నియోజకవర్గాల ప్రచారాలు చేస్తున్న కాంగ్రెస్, బిజెపి, బిఆర్‌ఎస్ అభ్యర్థులు ప్రస్తుతం పోలింగ్ బూత్‌లపై ఎక్కువ నజర్ పెడుతున్నారు. బూత్ పరిధిలో ఓటర్ల లిస్టు ఆధారంగా ముఖ్యమైన కార్యకర్తలను నేతలు ఇంచార్జీలుగా నియమించి పూర్తిస్థాయిలో ప్రచారాన్ని సాగిస్తున్నారు. ఈ ఎన్నికలు అత్యంత కీలకం కావడం, ఏడు నియోజకవర్గాల పరిధిలో అధికంగా ఓట్లు పోలయ్యేలా చూసుకోవాల్సిన బాధ్యత మూడు పార్టీల నాయకులపై ఉండటంతో గ్రామస్థాయిల్లోని బూత్ లెవల్‌పై మరింత దృష్టి సారించారు. దీని ప్రకారం ఖర్చుకూడా లెక్కచేయటడం లేదు. ప్రచారానికి ఇంకా మూడు రోజులు మాత్రమే సమయం ఉండటంతో ఆలోపే అన్ని పూర్తి చేసుకునే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారు.




# కాంగ్రెస్ రైతు పక్షపాతి

(మొదటిపేజీ తరువాయి)

అభ్యర్థి రఘురాంరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలోనే రైతులకు ఉపయోగపడే ఎన్నో ప్రాజెక్టులు నిర్మించడం జరిగిందన్నారు. ఉచిత విద్యుత్, పలు సంక్షేమ పథకాలను రైతులకు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి ఖమ్మం పార్లమెంటు స్థానాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఇచ్చిన హామీలను అమలు పరిచే బాధ్యతను తీసుకున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. రాజకీయ పరంగా ఖమ్మం జిల్లా ఎంతో చైతన్యవంతమైందన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి ఖమ్మం కాంగ్రెస్ కంచుకోట అని నిరూపించాలన్నారు. జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహ్మద్ జావిద్, రాయల నాగేశ్వరరావు, పుచ్చకాయల వీరభద్రం, మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మి నారాయణ, నల్లమల వెంకటేశ్వరరావు, దాసరి దానియేలు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మద్దినేని స్వర్ణకుమారి, వడ్డెబోయిన నర్సింహారావు, రావూరి సైదబాబు, పోరిక లక్ష్మి బాయి, ద్రౌపది, వినోద, నాగమణి, కొంటెముక్కుల నాగేశ్వరరావు, కోటేరు నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత

(మొదటిపేజీ తరువాయి)

నామ నాగేశ్వరరావును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు భక్తాంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి రవిచంద్ర మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు, 432 హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే ఇప్పుడు హామీలు అమలు చేయకుండా ఉత్తి చేయి చూపుతున్నారన్నారు. రైతు భరోసా పేరిట రూ. 10వేలను రూ. 15వేలకు పెంచుతామని చెప్పి అసలు రూ. 10 వేలే ఇవ్వడం లేదని సాగునీరు లేక పంటలు ఎండిపోయాయని కాస్తో కూస్తో పండితే దానిని కూడా కొనుగోలు చేయడం లేదని రవిచంద్ర తెలిపారు. రూ. 500 బోనస్ లేదు, కళ్యాణలక్ష్మి లేదు తులం బంగారం లేదని కాంగ్రెస్ ను నమ్మి మోసపోయామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నామన్నారు. కేసిఆర్ హయాంలో నీటి కొరత లేదని, విద్యుత్ కోత లేదని ప్రజలు ఇది గ్రహించి బిఆర్‌ఎస్ కారు గుర్తుకు ఓటేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పలువురు వృద్ధులు పింఛన్‌తో పాటు ప్రధానంగా నీటి సమస్యను ఏకరువు పెట్టారు. విద్యుత్ సమస్యపై పలువురు మాట్లాడుతూ విద్యుత్ కోతలు పెరిగిపోయాయని ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. వద్దిరాజు ఇంటింటికి తిరుగుతూ పేరు పేరున పలకరిస్తూ కారుకు ఓటేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు శీలంశెట్టి వీరభద్రం, పొన్నం వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు శీలంశెట్టి రమాదేవి, బుర్రి వెంకట్‌కుమార్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో బిఆర్‌ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజలను మోసం చేసింది..

(మొదటిపేజీ తరువాయి)

బ్యాలెట్ నమూనాను చూపుతూ కారు గుర్తుకు ఓటేసి బిఆర్‌ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావును గెలిపించాలని పువ్వాడ అజయ్‌కుమార్ ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు. అదేవిధంగా 44, 45, 49, 50, 51 డివిజన్లలో పరిధిలోని మామిళ్లగూడెం, మోర్ సూపర్ మార్కెట్, మార్కెట్ సెంటర్ నందు నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి ఇప్పుడు ఐదు నెలలైనా వాటిని అమలు చేయలేదన్నారు. రెండు లక్షల రుణమాఫీ అంటూ రైతులను మోసం చేసిందన్నారు. మహిళలకు నెలకు రూ. 2,500 బ్యాంక్ ఖాతాలో జమ చేస్తామని చెప్పి అమలు చేయడం లేదన్నారు. చదువుకునే విద్యార్థులకు స్కూటీలను అందిస్తామని బూటీ చేసిందన్నారు. కళ్యాణలక్ష్మి పథకం కింద లక్ష రూపాయల నగదుతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పి ఇవ్వకుండా కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. బిఆర్‌ఎస్ తొమ్మిదిన్నర ఏళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమం ప్రతి గడపకు వెళ్లాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ముందు చూపు లేకపోవడంతో ప్రజలకు సాగు, తాగునీటి కష్టాలు వచ్చాయని తెలిపారు. బిజెపి, కాంగ్రెస్ రెండు ఒకటేనన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయవన్నారు. 70 ఏళ్ల వయస్సులో కూడా కేసిఆర్ ప్రజల సంక్షేమం కోసం బస్సు యాత్ర చేస్తున్నారన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి నామ నాగేశ్వరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, మాజీ డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, ఆర్‌జెసి కృష్ణ, కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, మగ్బూల్, నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, శీలంశెట్టి వీరభద్రం, జక్కుల లక్ష్మయ్య, జక్కుల వెంకటరమణ, సతీష్, ఇలియాజ్, సలీం, జమాల్, లాలా, యూన్సీ, శ్రీను, తాహెరా, కరీముల్లా, మునాఫ్, అజ్జు, శ్రావణి, విమల తదితరులు పాల్గొన్నారు.



### తల్లాడలో నిబంధనలకు

# విరుద్ధంగా భవన నిర్మాణాలు

(మొదటిపేజీ తరువాయి)

పరిధి దాటినప్పుడు ఖచ్చితంగా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాల్సి ఉంది. కాని ఆ దిశగా అధికారులు ఆలోచన చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. అధికారుల వైఖరి కారణంగా తల్లాడ మేజర్ పంచాయితీ పెద్ద మొత్తంలో ఆదాయాన్ని కోల్పోతుంది. రెండు అంతస్తుల వద్ద ఆగాల్సిన నిర్మాణాలు నాలుగు దాటి ఐదుకు చేరుకుంటున్నా అధికారులు ఆ వైపుకు కన్నెత్తి చూడడం లేదు. పంచాయితీ నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణాలు జరిపితే కూల్చివేయడం లేదా జరిమానా విధించడం చేయాల్సి ఉంది. బహుళ అంతస్తుల నిర్మాణాలు జరుగుతున్న విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళితే అదేదో మాకు తెలియదన్నట్లుగానే వ్యవహరిస్తున్నారు. గ్రామ పంచాయితీ బహుళ అంతస్తులకు ఎలా అనుమతి ఇచ్చింది అని ప్రశ్నిస్తే ఆ విషయమే తమకు తెలియదన్నట్లు ఈవో మాట్లాడడం వెనక ఏదో జరిగి ఉంటుందన్న భావన నెలకొంది. ఇప్పటికైనా అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించి పంచాయితీ ఆదాయాన్ని పెంచడంతో పాటు నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలకు సంబంధించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలి

**రిటర్నింగ్ అధికారి విపి గౌతమ్**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని ఖమ్మం పార్లమెంటు నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో పోలింగ్ అధికారుల విధుల నిర్వహణపై ఉపాధ్యాయ యూనియన్లతో రిటర్నింగ్ అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 శాతం పోలింగ్ సిబ్బంది పోలింగ్ విధులకు హాజరు కావాలన్నారు. పోలింగ్ సామాగ్రి తీసుకోసుటకు డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి సకాలంలో చేరుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో రిసెప్షన్ కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించినట్లు ఆయన తెలిపారు. చల్లని తాగునీరు, అల్పాహారం, భోజన సౌకర్యం కల్పించామన్నారు. పోలింగ్ కేంద్రాలకు, పోలింగ్ కేంద్రం నుండి రిసెప్షన్ కేంద్రానికి తిరిగి ప్రధాన కార్య స్థానానికి రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. పోలింగ్ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్, ఇడిసిలు జారీ చేసినట్లు తెలిపారు. వీటి ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారితోషికం చెల్లిస్తామన్నారు. పోలింగ్ సిబ్బందికి పోలింగ్ మెటీరియల్ తో పాటు వెల్ఫేర్ కిట్ అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. పోలింగ్ సిబ్బంది సౌకర్యార్థం అన్ని రకాల చర్యలు చేపడుతున్నట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర శర్మ, డిఆర్‌డివో సన్యాసయ్య, కలెక్టరేట్ ఏవో అరుణ, పిఆర్టియు ప్రతినిధి వెంకటేశ్వర్లు, ఎస్టియు ప్రతినిధులు మాధవరావు, ఎస్‌కె కరామత్ అలీ, టిఎస్‌టిటిఎఫ్ ప్రతినిధులు పాపాలాల్, మంగ్యా నాయక్, టిఎస్ యుటిఎఫ్ ప్రతినిధులు రంజాన్, జివిఎన్ఎం రావు ఎస్టిఎఫ్ ప్రతినిధులు యాదగిరి, మన్సూర్, టిపిటిఎఫ్ ప్రతినిధులు విజయ్, నాగేశ్వరరావు, ఆర్యుపిపిటిఎస్ ప్రతినిధులు సుచరిత, ఉమాదేవి, టిఎస్జెహెచ్ఎంఏ ప్రతినిధులు వీరస్వామి, పిఆర్టియుటిఎస్ ప్రతినిధులు రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిని ఓడించడమే మన బాధ్యత

**-ప్రముఖ రాజకీయ విశ్లేషకులు పరకాల ప్రభాకర్**




**ప్రజాపక్షం/ ఖమ్మం :** 18వ పార్లమెంటుకు జరుగుతున్న ఎన్నికల్లో బిజెపిని ఓడించడమే మన బాధ్యత కావాలని ప్రముఖ రాజకీయ విశ్లేషకులు పరకాల ప్రభాకర్ కోరారు. బిజెపి మూడోసారి అధికారంలోకి వస్తే దేశం సంక్లిష్ట స్థితిని ఎదుర్కొంటుందని ఆయన హెచ్చరించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రాబోయే ఎన్నికలు మన బాధ్యత అనే అంశంపై స్థానిక ఎస్ఆర్ కన్వెన్షన్‌లో సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ కు ముఖ్య అతిథిగా హాజరైన ప్రభాకర్ మాట్లాడుతూ దేశం ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఒక సంక్లిష్ట స్థితిని ఎదుర్కొంటుందని ఇందుకు కారణం బిజెపియే అన్నారు. బిజెపి పాలనలో ఆర్థిక అంతరాలు పెరిగిపోయాయని దేశ సంపద కొద్ది మంది చేతుల్లో పోగుపడుతుందన్నారు. ఆర్థిక అంతరాలు పెరిగి దేశంలో ఇబ్బందికర పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని ప్రభాకర్ హెచ్చరించారు. దేశ సంపదను కొంత మందికి అప్పగించేందుకు కుట్ర చేస్తుందని తనను ఆర్థికంగా ఆదుకునే వారికే బిజెపి ఊతమిస్తుందని పరకాల ప్రభాకర్ ఆరోపించారు. ఏ కారణంతో విశ్లేషించిన బిజెపికి ఓటేయకపోవడమే అత్యుత్తమంగా భావించాలని ఆయన తెలిపారు. ఈ సెమినార్‌లో ప్రముఖ వైద్యులు ఎంఎఫ్ గోపినాథ్, విజయ్, వివిధ వర్గాల ప్రముఖులు పాల్గొన్నారు.

# ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా పని చేయాలి




## రిటర్నింగ్ అధికారి విపి గౌతమ్



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా పని చేయాలని ఖమ్మం పార్లమెంటు నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎన్నికల వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణ సామి, శంకర నంద్ మిశ్రా లతో కలిసి రిటర్నింగ్ అధికారి విపి గౌతమ్ ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియకు దగ్గరలో ఉన్నట్లు స్వేచ్ఛా న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు కృషి చేయాలన్నారు. పోలింగ్‌కు ముందు సైలెన్స్ పిరియడ్‌లో నిరంతరం అప్రమత్తంగాఉంటూ పటిష్ట నిఘా పెట్టాలన్నారు. సీజర్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరు సమానమని ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు ఇవ్వాలని ఆయన తెలిపారు. ఫంక్షన్ హాళ్లు, గోడౌన్ల తనిఖీలు చేపట్టాలన్నారు. ఎస్ఎస్‌టి చెక్‌పోస్టుల పర్యవేక్షణ చేయాలన్నారు. జన సంబంధం ఉన్న అవాసాలలో, వీధుల్లో, గల్లిల్లో తిరుగుతూ నిఘా పెట్టాలన్నారు. వాహనాలకు అమర్చిన పబ్లిక్ అడ్రస్ సిస్టం ద్వారా ఎన్నికల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. పోలింగ్ రోజున ఫ్లయింగ్ స్క్వాడ్ పాత్ర ఎంతో కీలకమని వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాల వద్ద పహారా చేయాలని ఆయన తెలిపారు. పోలింగ్ టర్నోవర్ తక్కువగా ఉన్న పోలింగ్ కేంద్రాల పరిధిలో పర్యటించి సమస్యలు ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్లను భయభ్రాంతులకు గురిచేయడం, ప్రలోభపెట్టడం చేస్తే క్విక్ రెస్పాన్స్ టీమ్‌కు సమాచారం ఇచ్చి చర్యలు చేపట్టాలన్నారు. రైల్వే స్టేషన్లలో తనిఖీలు చేపట్టాలని గూడ్స్ సెక్షన్ లోను తనిఖీలు చేయాలన్నారు. ఫంక్షన్ హాళ్లలో శుభకార్యాలు, ఇతర ఫంక్షన్లు కాక కుల సంఘాల సమావేశాలు, ఫేక్ ఫంక్షన్లు దృష్టికి వస్తే సదరు ఫంక్షన్ హాల్ యజమాని, నిర్వహకులపై చర్యలు తీసుకోవాలన్నారు. వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ మాట్లాడుతూ ఓటర్ల ఫిర్యాదులకు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఫిర్యాదు పరిష్కారం అవుతుందనే నమ్మకం ఓటర్లలో కల్పించాలన్నారు. సున్నిత ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాల సందర్శన చేస్తుండాలన్నారు. ప్రచార వాహన అనుమతులు తనిఖీ చేయాలన్నారు. వైన్స్, బార్లపై దృష్టి పెట్టాలన్నారు. పోలింగ్ కేంద్రాల సందర్శనలు పెంచాలన్నారు. వ్యయ పరిశీలకులు శంకర నంద్ మిశ్రా మాట్లాడుతూ ఎక్స్‌పెండించర్ సెన్సిటీవ్ జోన్లు, స్లమ్ ప్రాంతాలను గుర్తించి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం ప్రలోభాల నియంత్రణకై చర్యలు తీసుకోవాలన్నారు. సివిజిల్ యాప్ ఫిర్యాదులపై ఈ సందర్భంగా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలతో సమీక్షించారు. ఈ సమావేశంలో కంట్రోల్ రూమ్ నోడల్ అధికారి, జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి ఎ. శ్రీనివాస్, వ్యయ నోడల్ అధికారి, జిల్లా సహకార అధికారి మురళీధర్‌రావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వు ఇవిఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

## రిటర్నింగ్ అధికారి విపి గౌతమ్



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ కోసం రిజర్వు ఇవిఎం యంత్రాల సప్లమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు ఖమ్మం పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. బుధవారం పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాధారణ పరిశీలకులతో కలిసి నూతన కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్ కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్ రిజర్వు ఇవిఎం యంత్రాల సప్లమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్‌కు కేటాయించిన ఇవిఎం యంత్రాలలో 19 కంట్రోల్ యూనిట్లు మరమ్మతులకు గురికావడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన రిజర్వు కంట్రోల్ యూనిట్ల నుండి 32 కంట్రోల్ యూనిట్లను కేటాయించగా వాటిని సప్లమెంటరీ ర్యాండమైజేషన్ చేపట్టి కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్‌కు రిజర్వుగా కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, ఇడిఎం దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రఘురాంరెడ్డిని గెలిపించాలని సిపిఐ, కాంగ్రెస్ ప్రచారం





**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** సిపిఐ,సిపిఎం పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ ఖమ్మం లోక్‌సభ అభ్యర్థి రామసహాయం రంఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ సిపిఐ, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో ఏదులాపురం పంచాయతీలోని వరంగల్‌క్రాస్‌రోడ్డులో ఎన్నికల ప్రచారాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు దండి రంగరావు మాట్లాడుతూ...మే13న జరగనున్న ఎన్నికల పోలింగ్‌లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేయాల్సిందిగా ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను ప్రజలకు అందజేసి ఓట్లను అభ్యర్థించారు. అలాగే బిఆర్ఎస్ పార్టీకి చెందిన బుద్ధి ఈర నాగులు ఆ పార్టీని వీడి సిపిఐ పార్టీలో చేరాడు. దండి రంగారావు పార్టీ జెండాను కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వెంపటి రాము, అక్కినపల్లి కరుణాచారి, కోట శ్రీనివాస్‌రెడ్డి, బూరెల రాము, లగిశెట్టి రమేష్, బుద్ధి వెంకన్న, యువజన సంఘం నాయకులు రెబ్బగొండ్ల గోపి, తనకం భాస్కర్, దైథ జేమ్స్, శ్రీరంగం సాయి, కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్‌నాయక్, వెంపటి రవి, కళ్లెం శశిరెడ్డి, ఎన్‌పిచారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిషప్ బాల వీడ్కోలు




**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** ఖమ్మం రూరల్ మండలంలోని నాయుడుపేటలో గల బిషప్‌హౌస్ నందు మాజీ ఇంఛార్జ్ కతోలిక చర్చి పాలనాధికారి, ప్రస్తుత వరంగల్ బిషప్ ఉడుముల బాల వీడ్కోలు సన్మానం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రస్తుత బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ ఆధ్వర్యంలో కన్నులపండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఫాదర్‌లు సుధాకర్, విజయ్, వర ప్రసాద్‌రాజు, ఐజాక్, తప్పెట శౌరీ, స్లేవప్పా, పలువురు కన్సల్టర్స్, డీన్‌లు, సిఆర్ఐలు, ఫాదర్లు, సిస్టర్లు, బ్రదర్లు పాల్గొన్నారు.

# సతీష్‌ను పరామర్శించిన మాజీ మంత్రి పువ్వాడ



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం కార్పోరేషన్ 40వ డివిజన్ కార్పొరేటర్ దాదె అమృతమ్మ భర్త దాదె సతీష్‌ను మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది కోలుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సతీష్‌ను బుధవారం మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తీవ్ర జ్వరం, ప్లేట్లెట్స్ తగ్గి ఆరోగ్యం విషమంగా మారిందని సకాలంలో వైద్య చికిత్స అందించడంతో కోలుకున్నారని భార్య అమృతమ్మ తెలిపారు. ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు వహించాలని వైద్యుల సూచనల మేరకు మందులు వాడాలని మాజీ మంత్రి పువ్వాడ సూచించారు. వైద్య పరంగా ఎలాంటి అవసరం వచ్చినా తక్షణమే తనకు తెలియజేయాలని పువ్వాడ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, మగ్బూల్, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దస్తగిరి మృతి పట్ల పువ్వాడ సంతాపం



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరం ఖిల్లాకు చెంది ఎండి దస్తగిరి మృతి పట్ల మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. బుధవారం ఖిల్లాలోని వారి నివాసానికి వెళ్లి దస్తగిరి భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. వారి ఆత్మకు శాంతి కలగాలని అల్లాను ప్రార్థించారు. సంతాపం తెలిపిన వారిలో నజీముద్దీన్, న్యాయవాదులు తౌసిఫ్, బిచ్చాల తిరుమలరావు, అజీజ్, తాజుద్దీన్, రియాసత్, ఫిరోజ్, ఇజార్, మోహిసిన్ తదితరులు ఉన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/ తల్లాడ :** మే 13న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు సహకరించాలని ఎంపిడిఓ మిట్టకోలు చంద్రమౌళి అన్నారు. బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నందు పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై మండల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా సాగడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను, కనీస సదుపాయాలపై వివరించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కనీస సౌకర్యాలైన టెంట్, కుర్చీలు, తాగు నీరు, కూలర్లు తదితర సదుపాయాలుఏర్పాటు చేయాలని తెలిపారు. ఒక్కో పోలింగ్ కేంద్రానికి కనీస వసతుల కల్పనకు రూ.2వేలు చొప్పున మొత్తం 57పోలింగ్ కేంద్రాలకు రూ.1,14000 కార్యదర్శులకు అందచేయటం జరిగిందని తెలిపారు. అలాగే వికలాంగులకు, వయో వృద్ధులకు ఉచిత రవాణా సౌకర్యం నిమిత్తం ఆటోలు ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. అనంతరం ఉచిత రవాణా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఎంపిఓ శ్రీదేవి, మండల వైద్యాధికారి డాక్టర్ రత్నమనోహర్, ఎంఇఓ దామోదర్‌ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు ఉపాధిహామీ సిబ్బంది, ఐకెపి సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపిలో పలు కుటుంబాలు చేరిక



**ప్రజాపక్షం/ తల్లాడ :** బిజెపి తల్లాడ మండల శాఖ ఆధ్వర్యంలో తల్లాడ మండలంలోని అంబేద్కర్ నగర్ గ్రామం నుండి పలు కుటుంబాలు బిజెపిలో చేరాయి. బుధవారం ఖమ్మం పార్లమెంటరీ కార్యాలయం నందు పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు తనయుడు తాండ్ర వినీతిరావు, జిల్లా ఉపాధ్యక్షులు గుత్తా వెంకటేశ్వర్లు సమక్షంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చల్లా నాగులు, మండల అధ్యక్షులు వెంకట రామారావు ఆధ్వర్యంలో తల్లాడ మండలం అంబేద్కర్ నగర్ వాసులైన వరపర్ల రామారావు, దొడ్డ ప్రభాకర్, కోపల రాజారావు, జినుగు కిరణ్, తంబల ఆశీర్వాదంతో పాటు తదితరులు పార్టీలో చేరగా వారికి పార్టీ కండవాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరిగి మళ్లీ కేంద్రంలో మోడీ నేతృత్వంలో బిజెపి పాలన వస్తేనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, ఖమ్మం ఎంపి అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలింగ్ విధులు పట్ల అప్రమత్తం



ప్రజాపక్షం/నేలకొండపల్లి : పోలింగ్ రోజున పంచాయతీ కార్యదర్శులు విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని నేలకొండ పల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండల పరిషత్ కార్యాలయం లో బుధవారం పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...పోలింగ్ విధుల కు వచ్చే అధికారులకు వసతి ఏర్పాట్లు పై జాప్యం చేయవద్దని సూచించారు. దివ్యాంగుల కోసం ప్రతీ పంచాయతీ ఆటో ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దివ్యాంగుల ను పోలింగ్ కేంద్రాల కు తరలించే బాధ్యత మల్టీఫర్పస్ వర్కర్స్ కు ఇవ్వాలని అన్నారు. పోలింగ్ సాయంత్రం ఆరు గంటల వరకు ఉన్నందున్న రాత్రి ఏరాట్లు ను చూడాలని అన్నారు. ప్రతీ ఒక్కరూ ఎన్నికల సమన్వయంతో ప్రశాంతంగా నిర్వహించేలా సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ డీఈఈ మన్మధరావు, మండల పంచాయతీ అధికారి శివ, ఐకేపీ ఏపీయం ఆశోక్‌రాణి తదితరులు పాల్గొన్నారు.

## మరోమారు నామను ఆశీర్వదించాలి



ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ : తెలంగాణ గొంతుకైన నామా నాగేశ్వరరావును ప్రజలు మరోమారు ఆశీర్వదించాలని బిఆర్ఎస్ నాయకుడు మానుకొండ శ్రీనివాస్ ప్రజలకు పిలుపునిచ్చాడు. బుధవారం ఖమ్మం రూరల్ మండలంలోని నాయుడుపేటలో శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నామ ముత్తయ్య ట్రస్ట్ ద్వారా నామా నాగేశ్వరరావు నీరులేని గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా మంచినీటిని అందించారన్నారు. అదేవిధంగా నష్టాలు వస్తున్నప్పటికీ రైతుల కోసం షుగర్ ఫ్యాక్టరీని నడుపుతూ చెరుకు రైతుల ఇండ్లలో వెలుగులు నింపుతున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి ఎంపీగా గెలుపొంది,లోకసభ పక్ష నేతగా తెలంగాణ గొంతును పార్లమెంట్‌లో వినిపించడంతో పాటు ఈ ప్రాంతానికి కావాల్సిన నిధులను కేంద్రం నుంచి రాబట్టారన్నారు. అటువంటి అభివృద్ధి ప్రథాత, మానవత్వం కలిగిన నామాను మే13న జరగనున్న ఎన్నికల్లో కారుగుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించాడు. అనంతరం బిఆర్ఎస్ శ్రేణులు ఇంటిటా తిరిగి ఎన్నికల ప్రతులను అందించి ఓటును అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నాశనబోయిన కనకయ్య, శీలం రవికుమార్, మేకల ఉదయ్, పసుపులేటి శ్రీను, లక్ష్మయ్య, కొట్టి నాగభూషణం, అంజిబాబు, బోయిన కృష్ణ, కోకిల రామారావు, గొర్రె నవీన్, ముత్తుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై అవగాహన



ప్రజాపక్షం/ మధిర : మధిర మండల రాయపట్నం గ్రామంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఓటు హక్కు వినియోగం, సి విజిల్ యాప్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ, రాష్ట్ర ప్రోగ్రాం కో ఆర్డినేటర్లు కోట వెంకట్, కన్నెపోగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఓటు అనేది మన హక్కు అని, ఓటు ఉపయోగించుకునే విధానం మన చేతుల్లోనే ఉంటుందన్నారు. భావితరాల భవిష్యత్‌ను మార్చే ఓటును ప్రతిఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవాలన్నారు. మద్యం, డబ్బుకు లొంగకుండా ఓటును వేయాలని, ఎవరైనా అక్రమాలకు పాల్పడితే 1950నెంబర్‌కు లేదా సివిజిల్ యాప్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యువత, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం



ప్రజాపక్షం/ మధిర : మధిర మున్సిపాల్టీలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేసింది. మే 13న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం మధిర మున్సిపాల్టీ పరిధిలోని 21వ వార్డులో వార్డు కౌన్సిలర్ యర్రగుంట లక్ష్మి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించి హస్తం గుర్తుపై ఓటేసి కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓట్లను అభ్యర్థించారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని, రాహుల్‌గాంధీని ప్రధానిగా చేసి దేశంలో ఇందిరమ్మ రాజ్య స్థాపనకు ప్రజలు సహకరించి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మధిర, ఎర్రుపాలెం మండలాల్లో భట్టి పర్యటన

ప్రజాపక్షం/ మధిర : త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం ఎంపి అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క గురువారం మధిర, ఎర్రుపాలెం మండలాల్లో పర్యటించనున్నారని మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, పట్టణ అధ్యక్షులు మిరియాల రమణగుప్త తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రులు, ఎంపి అభ్యర్థి రఘురాంరెడ్డి పాల్గొంటారని, కాంగ్రెస్ శ్రేణులు అధికసంఖ్యలో పాల్గొని పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

# చిన్న విత్తనం మహా వృక్షమైంది..

-వందలాది మంది చిన్నారులకు సంకల్ప నీడ నిస్తుంది
-మెడికల్ కాలేజీ సూపరింటెండెంట్ కిరణ్
-సంకల్ప ఆధ్వర్యంలో ప్రపంచ తలసేమియా దినోత్సవం






ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : 15 ఏళ్ల క్రితం నలుగురైదుగురు చిన్నారుల కోసం సేవా కార్యక్రమాలు ప్రారంభించేందుకు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వేసిన చిన్న విత్తనం నేడు మహా వృక్షమైందని ప్రభుత్వ మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్. కిరణ్, ఆర్టిసి సీనియర్ వైద్యాధికారి ఏవి గిరిసింహారావు తెలిపారు. బుధవారం ఖమ్మంలోని గుప్త కోణార్క్ హోటల్‌లో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ తలసేమియా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మంజిల్లాతో పాటు చుట్టు పక్కల ప్రాంతాల్లో తలసేమియాతో బాధపడుతున్న వందలాది మంది చిన్నారులకు వైద్య సేవలు అందించడం గొప్ప విషయమన్నారు. వైద్యుల సహకాం, సంస్థ బాధ్యుల చేయూతతో తలసేమియా చిన్నారులు నిశ్చింతగా జీవిస్తున్నారని తెలిపారు. డాక్టర్ రమేష్‌బాబు మాట్లాడుతూ తలసేమియాపై విస్తృత ప్రచారం చేయాలని వ్యాధి నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ కంభం పాటి నారాయణరావు మాట్లాడుతూ తలసేమియా చిన్నారులకు సంకల్ప సంస్థ అందిస్తున్న సేవలను కొనియాడారు. ఐఎంఏ తరుపున చిన్నారులకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, చిన్నారులకు, సంస్థకు అవసరమైన సహకారాన్ని అందిస్తామని తెలిపారు. సంకల్ప సంస్థ బాధ్యులు పి. అనిత మాట్లాడుతూ సంకల్ప ఆధ్వర్యంలో 250 మంది పిల్లలకు ఉచితంగా మందులు, రక్తాన్ని అందజేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 11 మంది చిన్నారులకు బోన్‌మ్యారో చికిత్స చేయించామని ఎనిమిది మంది చిన్నారులు తలసేమియా ఫ్రీ అయ్యారని తెలిపారు. తొలుత తలసేమియాతో మృతి చెందిన చిన్నారులకు నివాళులర్పించారు. ప్రపంచ తలసేమియా దినోత్సవ వేడుకల్లో భాగంగా చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు అలరించాయి. మ్యాజిక్ షో, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆటల పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్, వైద్యులు డి. నారాయణమూర్తి, సాయి భార్గవ్, లక్ష్మి దీప, లలిత, రజిత, పి. పావని, అనురాధ, పి. రవిచందర్, పి. ఉదయ్‌భాస్కర్, పి. వంశీకిరీటి, ఎన్. ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కారు గుర్తుకు ఓటేసి నాన్నను ఆశీర్వదించండి

- నామ తనయుడు పృథ్వీతేజ



ప్రజాపక్షం/ మధిర : కారు గుర్తుపై ఓటేసి ఆశీర్వదించి తన తండ్రి నామ నాగేశ్వరరావును గెలిపించాలని ఖమ్మం పార్లమెంట్ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి నామ నాగేశ్వరరావు పెద్ద కుమారుడు నామ పృథ్వీ, అల్లుడు ముత్తవరపు వెంకటేశ్వరరావు కోరారు. బుధవారం మధిర మున్సిపాల్టీలోని 4, 13వ వార్డుల్లో ఇంటింటికి వెళ్లి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30ఏళ్లుగా జిల్లా రాజకీయాల్లో ఉంటూ ప్రజా సేవలో మీ అందరివాడిగా ఉన్న నామ నాగేశ్వరరావును మరోసారి గెలిపించి పార్లమెంట్‌కి పంపించాలన్నారు. రాష్ట్ర, జిల్లా ప్రజల గొంతుకను పార్లమెంట్‌లో గట్టిగా విన్పించే సమర్థ నాయకుడు నామ నాగేశ్వరరావు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు పల్లపోతు వెంకటేశ్వరరావు, నాయకులు మొండితోక జయాకర్, సహకార సంఘం అధ్యక్షులు బిక్కి కృష్ణప్రసాద్, పట్టణ కార్యదర్శి అరిగె శ్రీనివాసరావు, నాయకులు వాసిరెడ్డి నాగేశ్వరరావు, కౌన్సిలర్ అప్పారావు, ఇక్బాల్, వంకాయలపాటి నాగేశ్వరరావు, తాళ్ళూరి హరీష్‌బాబు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కవితను అత్యధిక మెజార్టీతో గెలిపించండి





ప్రజాపక్షం/కరకగూడెం: మన కోసం, మన రాష్ట్రం కోసం నిరంతరం పోరాడే ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని కరకగూడెం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమయ్య అన్నారు. బుధవారం కరకగూడెం మండలం కన్నాయిగూడెం, కలవల నాగారం, వెంకటాపురం గ్రామాలలో రాష్ట్ర మాజీ ప్రభుత్వ విప్ అండ్ పినపాక మాజీ శాసనసభ్యులు అండ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు, ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో మహబూబాబాద్ బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితని గెలిపించాలని కోరుతూ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రావుల సోమయ్య ఉపాధి హామీ పనులు చేస్తున్న ప్రజలను కలిసి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.. ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గ ఇంచార్జ్ వట్టం రాంబాబు మాట్లాడుతూ బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ నాయకత్వంలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాలుగు నెలల్లోనే భ్రష్టు పట్టించిందని అన్నారు. తెలంగాణ హక్కులను కాపాడే పార్టీ బిఆర్ఎస్ పార్టీ ఒక్కటేనని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేసి మహబూబాబాద్ బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం కావడంతో ప్రజలు బిఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో జరిగిందన్నారు. బిఆర్ఎస్ అంటే భరోసా... సంక్షేమం.. అని, అపర భగీరథుడు కేసీఆర్ అని అన్నారు. ప్రజలు మరోసారి మోసపోకుండా బిఆర్ఎస్ కు మద్దతు పలకలన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ తెలంగాణ ప్రజల ప్రయోజనాలు కాపాడడం కోసం బిఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు. గతంలో 10 సంవత్సరాలు బిఆర్ఎస్ పాలనలో ప్రజలకు సమృద్ధిగా సంక్షేమ ఫలాలు అందించడం జరిగిందిని, సాగునీరు, కరెంటు వంటి ఇబ్బందులు తలెత్తలేదన్నారు. ఆరు గ్యారెంటీల అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకులు ఏడ్ల శ్రీనివాస్, పినపాక నియోజకవర్గం ఇంచార్జ్ వట్టం రాంబాబు, రేగా సోషల్ మీడియా సభ్యులు గిద్దె సాయి కిరణ్, శేఖర్, కల్తీ నరేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# హోరెత్తిస్తున్న ప్రచారం..!



ప్రజాపక్షం/ అశ్వారావుపేట : పార్లమెంట్ ఎన్నికలు దగ్గరపడుతున్నా కొద్ది కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ప్రజల్లోకి చొచ్చుకుపోయి ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. దీంతో ఎక్కడ చూసినా తమ పార్టీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ రెండు పార్టీలు పోటాపోటీగా తమదైన శైలిలో వేర్వేరుగా ఓటర్లను ఆకట్టుకునే విధంగా ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. మండలంలో అన్ని గ్రామాల్లో రెండు పార్టీలకు చెందిన ప్రచార వాహనాలు మైకుల ద్వారా ప్రచారం చేస్తుంది. ఇంటింటా ప్రచారంలో కార్యకర్తలు ఓట్లు అభ్యర్థిస్తూ కరపత్రాలు, డోర్ పోస్టర్లు అంటిస్తున్నారు. కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకుని ప్రజలను మోసం చేసిందని, ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి చేసింది ఏమిలేదని బిఆర్ఎస్‌కు ఓటేసి గెలిపించాలని బిఆర్ఎస్ నాయకులు కోరుతుంటే, మరో పక్క కాంగ్రెస్ నాయకులు పదేళ్ళ కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమిలేదని నాలుగు నెలల కాలంలో కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను దశలవారీగా అమలు చేస్తుందని, దీనిలో భాగంగా మహిళలకు ఫ్రీ బస్సు, రూ.500లకే గ్యాస్, ఇందిరమ్మ ఇళ్లు వంటి ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని పేర్కొంటూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తే రాష్ట్రంలో, కేంద్రంలో కూడా అధికారంలోకి వస్తే మరిన్నీ ప్రజా సంక్షేమ పథకాలతో పాటు అన్ని వర్గాల పేదలకు కూడా సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేస్తున్నారు. ఉపాధి కూలీలకు సైతం కలుస్తూ రెండు పార్టీలు వేర్వేరుగా ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటి నుండే ఓటర్లను ఆకట్టుకునేందుకు ఇరు పార్టీల సైతం మద్యం, కూలీ డబ్బులు ఇస్తూ ఓటర్లను మభ్యపెట్టి ఓట్లు పొందేందుకు నానా తతంగం చేస్తున్నారు. మండల నాయకత్వంతో పాటు గ్రామ నాయకులు, కార్యకర్తలు ఎండను సైతం లెక్క చేయకుండా ఎవరికి వారే లబ్ధి పొందే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. అయితే ఓటర్లు మాత్రం ఎవరు వచ్చినా సరే అంటున్నారు. కాని నాయకులు మాత్రం స్పష్టమైన హామీని మాత్రం ఇవ్వటం లేదు. బిఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యాలు, 4నెలల కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఓటర్లు క్షుణ్ణంగా పరిశీస్తున్నట్లు కనబడుతుంది. రెండు ముఖ్యమైన రాజకీయ పార్టీలకు చెందిన నాయకులకు సైతం ఓటరు నాడిని పట్టుకోలేకపోతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి జోష్‌లో ఉన్న కాంగ్రెస్ నాయకులు ఓటర్లు తమ వైపు ఉన్నారని చెప్పుతుంది. 10ఏళ్ళ ప్రభుత్వంలో ఉన్న బిఆర్ఎస్ నాయకులు మాత్రం కాంగ్రెస్ 100రోజుల్లో అమలు చేస్తామన్న 6గ్యారంటీల్లో కొన్ని గ్యారంటీలను అమలు చేయలేదని దీంతో ఓటర్లు రహస్యంగా బిఆర్ఎస్‌కు ఓట్లు వేస్తారు అంటున్నారు. కాని రెండు పార్టీ నాయకులు అంచనాలను తలకిందులు చేసే విధంగా ఓటర్లు ఆలోచిస్తున్నారే వాదన కూడా లేకపోలేదు. రెండు పార్టీలు సైతం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రచారం చేస్తున్నారు. రెండు పార్టీల ఆశాలకు ఓటర్లు ఎలాంటి తీర్పును ఇవ్వనున్నారో మునుముందు తెలుస్తుంది.

## కెసిఆర్ బస్సు యాత్రతో కాంగ్రెస్ నాయకుల గుండెల్లో రైళ్లు పరుగులు

-మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి
కవితను భారీ మెజార్టీతో గెలిపించండి : రేగా







ప్రజాపక్షం/బూర్గంపాడు: బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన బస్సు యాత్రతో కాంగ్రెస్ నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని, కేసీఆర్ దెబ్బకు ప్రభుత్వం వెంటనే రైతుల ఖాతాల్లో రైతుబంధు జమ చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంఎల్ఏ రేగా కాంతారావు అన్నారు. బుధవారం మండలంలోని మోరంపల్లిబంజర్ సీనియర్ బిఆర్ఎస్ నాయకులు మేడం లక్ష్మీ నారాయణరెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితలు హాజరయ్యారు. ఈసందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ అమలు కానీ హామీలను ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకులకు గుణపాఠం చెప్పేందుకు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ బస్సు యాత్రను చేపట్టి కాంగ్రెస్ కుయుక్తులను బయటపెట్టగా బెంబేలెత్తిన ప్రభుత్వం వెంటనే రైతుబంధు నిధులు జమచేసిందన్నారు. ఇంటిలిజెన్స్ ద్వారా ప్రత్యేక నివేదికలు తెప్పించుకున్న ప్రభుత్వానికి రైతులు, ప్రజలు కోపంతో రగిలిపోతున్నారని కూడా కనపించడం లేదని ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలైనప్పటికీ వారు చేసిన అభివృద్ధి శూన్యమని ఆరోపించారు. అనంతరం మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ సమస్యలపై ప్రశ్నించే కవితను మరో మారు గెలిపించాలని కోరారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో పినపాక నియోజకవర్గానికి అధిక నిధులు మంజూరు చేశామని, ప్రధానంగా పోడు సమస్యలతో బాధపడుతున్న పోడు రైతులకు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ పోడు పట్టాలివ్వగా అత్యధికంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోడు రైతులకే వీటిని ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి మాలోత్ కవిత మాట్లాడుతూ బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ సారథ్యంలో మహబూబాబాద్ పార్లమెంట్‌కు పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేశామని, మరో మారు తనను గెలిపించినట్లయితే మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానని అన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పార్లమెంట్‌లో వినిపించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, కార్యకర్తలు, నేతలు తన గెలుపు కోసం కృషి చేసి మరోమారు ఆశీర్వదించాలన్నారు. ఈసమావేశంలో జెడ్‌పిటిసి కామిరెడ్డి శ్రీలత, సొసైటీ ఛైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, మాజీ ఎంపిటిసి తోటమల్ల సరిత, గ్రామ శాఖ అధ్యక్షులు ఖగేందర్‌రెడ్డి, మండల నాయకులు జలగం జగదీష్, పోడియం నరేందర్, కొనకంచి శ్రీనివాసరావు, బెజ్జంకి కనకాచారి, గోనెల నాని, చల్లకోటి పూర్ణచందర్‌రావు, చుక్కపల్లి బాలాజీ, వలదాసు సాలయ్య, సాధిక్ పాషా, రవికుమార్, కుర్సం వెంకన్న, చిన్నబ్బాయి, భూక్యా సీతారాములు, అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా కిసాన్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా దాసరి ఐలయ్య



ప్రజాపక్షం/కారేపల్లి: వైరా నియోజకవర్గం సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన దాసరి ఐలయ్య జిల్లా కిసాన్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా నియమితులయ్యారు. నియామక పత్రాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మొక్కా శేఖర్‌గౌడ్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. దాసరి ఐలయ్య గతంలో సింగరేణి మండలం కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులుగా కొనసాగారు. బుధవారం జిల్లా కిసాన్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా ఎన్నికయ్యారు. వారి వెంట ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్‌ప పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు రాచబండి నాగేశ్వరరావు, మాజీ ఎంపిటిసి గడ్డం వెంకటేశ్వర్లు, మాజీ ఉప సర్పంచ్ కొమ్ము వెంకన్న, మండల వెంకన్న, పచ్చిపాల వెంకట్‌యాదవ్, రాచబండి చిరంజీవి, బోడా రవి అభినందించారు.

## రఘురాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

-సిపిఐ జిల్లా నాయకులు దొండపాటి



ప్రజాపక్షం/కొణిజర్ల : ఇండియా కూటమి అభ్యర్థి రఘురాంరెడ్డిని భాజీమెజీర్టీతో గెలిపించాలని సిపిఐ జిల్లా నాయకులు దొండపాటి రమేష్ అన్నారు. బుధవారం కొణిజర్లలోని ఉపాధి హీమి కూలీలవద్ద ప్రచారం నిర్వహించారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతు గత పదిసంవత్సరాలుగా బిజేపి ప్రభుత్వ పరిపాలనలో కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తు ప్రమాదకరమైన పాలన కొనసాగించారని అన్నారు. బిజేపిని ఓడించేందుకు ప్రతి ఓటరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే దేశప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఐ కార్యదర్శి స్వర్ణ రమేష్ , కాంగ్రేస్ అధ్యక్షుడు గుర్రం రమేష్ , సొసైటి వైస్ చైర్మన్ నెల్లూరి రమేష్ , కొనకంచి మోష , గుడివాడ వెంకటేశ్వర్లు , కాశిమల్ల భాస్కర్ , దేవర వెంకన్న , పోతురాజు సురేష్ , సిపిఎం నాయకులు తాతా వెంకయ్య, యర్ర శ్రీను , గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి మద్దతు కోరిన బిజేపి నాయకులు



ప్రజాపక్షం/మణుగూరు: మండల కేంద్ర మైనమణుగూరులో బిజెపి నాయకులు బుధవారం తెలుగుదేశం పార్టీ ఆఫీసుకు వచ్చి మద్దతు కోరారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఎన్డీఏలో ఉన్నందున తప్పకుండా ఎన్డీఏ అభ్యర్థి గెలుపు కోసం తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇంఛార్జి తాతా మాధవి లత, నియోజకవర్గ నాయకులు చందా మధు, మేదర మెట్ల శ్రీనివాసరావు, పసునూరి సీతమ్మ, కృష్ణ, ధర్మరాజు శంకర్, ఎం నాగేశ్వరరావు, విజయలక్ష్మి, శాంతమ్మ, బిజెపి నుండి నియోజకవర్గ ఎమ్మెల్యే కన్వీనర్ పొన్నం బిక్షపతి, ఐలయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి, పినపాక ప్రభారి కృష్ణ వేణి నాయక్, చీకటి మహేష్ కోఆర్డినేటర్, చిర్రా సరస్వతి మహిళా మోర్చా అధ్యక్షురాలు పాల్గొన్నారు.

## నామని భారీ మెజార్టీతో గెలిపించాలి



ప్రజాపక్షం/ములకలపల్లి: ములకలపల్లి మండలంలోని తాళ్లపాయి పంచాయితీ రింగిరెడ్డిపల్లి గ్రామంలో కొండ్రు ముత్తేలు చెరువు, పొలగలపల్లి పంచాయితీ రాజుపేట గ్రామం ఎర్రచెరువుల ఉపాధి కూలీల దగ్గరు జెడ్‌పిటిసి సున్నం నాగమణి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మోరంపూడి అప్పారావులు వెళ్లి ఖమ్మం పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామా నాగేశ్వరరావును కారు గుర్తుకు ఓటు వేయాలని విస్తృతంగా ప్రచారం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌ను ఓడించాలని తెలిపారు. కారు గుర్తుకు ఓటేసి నామాని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో తాళ్లపాయి మాజీ సర్పంచ్ బైటి రాజేష్, బైటి రాము, సూరం పుల్లారావు, పొక్కిలి రాజు, పురేటి నరసింహారావు, గుడపాటి సురేష్, గందూరి అనిల్, పొక్కిలి దానియాలు, గందూరి ప్రమోద్, రావుల కృష్ణ, గొల్లమూడి బాలకృష్ణ, బల్ల రాము, గోడ్ల భాష, పత్తిభిక్షం, నరసింహారావు, సత్తిపండు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలి



ప్రజాపక్షం/ములకలపల్లి:మతోన్మాద బిజెపిని ఓడించి ఇండియా కూటమి అభ్యర్థి రామసహాయం రఘురామరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య పిలుపునిచ్చారు. ములకలపల్లి మండల కేంద్రంలో జరిగిన సిపిఎం మండల స్థాయి జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ అనేక వాగ్దానాలు చేసి గత తొమ్మిది సంవత్సరాలుగా దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రజాసమస్యలు గాలికి వదిలేసి సంపన్న వర్గాల జపం చేస్తూ ఈ దేశంలో పేదరికాన్ని పెంచి పోషించిందన్నారు.ఇంటియా కూటమి నుంచి ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి రామసహాయం రఘురామరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించడంలో పార్టీ శ్రేణులు అగ్రభాగంలో ఉండి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె పుల్లయ్య, మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, నాయకులు పొడియం వెంకటేశ్వర్లు, గౌరి నాగేశ్వరరావు, వి రవికుమార్, రావుజా, వీరస్వామి, ఆదినారాయణ, రాంమూర్తి, సారయ్య, లక్ష్మి నర్సయ్య, తిరుపతమ్మ, వెంకటేశ్వర్లు, వెంకటనర్సమ్మ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మతతత్వ బిజెపిని ఓడించండి



**సిపిఐ వైరా నియోజకవర్గ ఇంచార్జి యర్రా బాబు**

**ప్రజాపక్షం/కారేపల్లి:** దేశంలో మత విద్వేషాలను రెచ్చగొట్టే ప్రజలను విభజించి పాలిస్తున్న బిజెపి నరేంద్రమోడీ ప్రభుత్వాన్ని ఓడించి ఇండియా కూటమి అభ్యర్థి రామసహాయ రఘురాంరెడ్డిని గెలిపించాలని సిపిఐ వైరా నియోజకవర్గ ఇంచార్జి యర్రా బాబు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో మండల కార్యదర్శి బోళ్ళ రామస్వామి అధ్యక్షతన జరిగిన సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో యర్రా బాబు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కేంద్రంలో గత 10 సంవత్సరాల నుండి ప్రజలపై మోయలేని భారాలు మోపిందని, గ్యాస్, పెట్రోల్, డిజిల్ ధరలు పెంచి సామాన్యులను ఇబ్బందులకు గురి చేస్తుందని విమర్శించారు. దేశంలో మైనార్టీలకు మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల13వ తేదీన జరిగే ఖమ్మం పార్లమెంటు ఎన్నికల్లో సిపిఐ బలపరుస్తున్న కాంగ్రేస్ అభ్యర్థి రఘురామిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుటకు మండలంలో ఉన్న సిపిఐ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల నాయకులు చెరుకూరి నర్సయ్య, రెడ్డిబోయిన రవి, నాగవెల్లి సుధాకర్, చింతల హనుమంతు, వాంకుడోతు కీల్యా, ఇస్లావత్ అమ్రు, సయ్యద్ అసూర్, లకావత్ కిసన్ తదితరులు పాల్గొన్నారు.

# కవితని భారీ మెజార్టీతో గెలిపించాలి

**-జెడ్‌పిటిసి కామిరెడ్డి శ్రీలత**

**ప్రజాపక్షం/బూర్గంపాడు:** మన కోసం, మన రాష్ట్రం కోసం నిరంతరం పోరాడే ఏకైక పార్టీ బిఆర్ఎస్ అని జెడ్‌పిటిసి కామిరెడ్డి శ్రీలత అన్నారు. బుధవారం మోరంపల్లిబంజర గ్రామ పంచాయితీలో రాష్ట్ర మాజీ ప్రభుత్వ విప్, పినపాక మాజీ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో మహబూబాబాద్ బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె ఉపాధి హామీ పనులు చేస్తున్న ప్రజలను కలిసి బిఆర్ఎస్ పార్టీ ఎంపి అభ్యర్థి మాలోత్ కవితని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మోరంపల్లిబంజర్ గ్రామ శాఖ అధ్యక్షులు కైపు ఖగేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు చేతుల పెద్దవీర్రాజు, గంగుల చంద్రశేఖర్‌రెడ్డి, బత్తుల రామకొండారెడ్డి, కామసాని వెంకటేశ్వర్లు, బండారు సోమయ్య, మాజీ వార్డు సభ్యులు కామిరెడ్డి పద్మ, మేదం విజయలక్ష్మి, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

**-ఎంపీ అభ్యర్థి కవితను భారీ మెజార్టీతో గెలిపించాలి**
**-బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి**



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** బిఆర్ఎస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి అన్నారు. బుధవారం సోంపల్లి గ్రామ పంచాయితీలో రాష్ట్ర మాజీ ప్రభుత్వ విప్, పినపాక మాజీ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో మహబూబాబాద్ బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎంపి అభ్యర్థి మాలోత్ కవితని గెలిపించాలని కోరుతూ ఆయన ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ఓటు వెయ్యాలని ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గతంలో బిఆర్ఎస్ పార్టీ రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతు భీమా వంటి అద్భుతమైన పథకాలు అందించినట్లు పేర్కొన్నారు. గత శాసన సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని, ఎన్నికల హామీలు అమలు చేయడం లేదని ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీకి ఎంపి ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. కాంగ్రెస్ నేతలు ఇచ్చిన హామీలు నెరవేరాలంటే బిఆర్ఎస్ గెలవాలన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు బోరెం శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టరులు తోకల అనిత, శ్రీను, నాయకులు కనుకు సీతయ్య, దనుగూరి నాగేశ్వరరావు, పెంకే శ్రీనివాస్, పొందు శ్రీనివాసరావు, జాజ్జి వెంకటరమణయ్య, నస్కూరి స్వామి, కనుకు రాఘవులు, బింగి తిరుపతిరావు, పాల్గొన్నారు.



# నల్ల నేలపై వికసించిన విద్యా కుసుమానికి జ్ఞాపిక, సన్మానం

**ప్రజాపక్షం/మణుగూరు:** ఇటీవల విడుదలైన పదవ తరగతి 2024 పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో మణుగూరు సింగరేణి ఏరియా పాఠశాల కు చెందిన ఉప్పుతల మానస ఇంగ్లీష్ మీడియంలో అత్యంత ప్రతిభ కనబరిచి పది పాయింట్లకు పది పాయింట్లు సాధించినందుకు గాను మణుగూరు ఏరియా టి బి జి కె యస్ నాయకులు మానస కు మిఠాయి అందించి జ్ఞాపిక ద్వారా అభినందనలు తెలిపారు. ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామ చందర్ దిశా నిర్దేశం, ఏరియా డి వై జి యం రమేష్ ప్రణాళిక విధానం, పాఠశాల ప్రిన్సిపాల్ మేరి కుమారి మరియు వారి అధ్యాపక బృందం అంకితభావ ప్రోత్సాహం ద్వారా కష్టపడిన తీరు వల్లనే పాఠశాలలో పదవ వ తరగతి విద్యార్థులు అత్యంత అద్భుతమైన ప్రతిభను కనబరిచి ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా నిలవడం అభినందనీయమైన అంశం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగెల్లి, రామాచారి, పవన్ కుమార్, నాగేశ్వర రావు, వినయ్ కుమార్ శ్రీనివాస్, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.



# తలసేమియా రహిత సమాజానికి కృషి చేయాలి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** తలసేమియా రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ప్రపంచ తలసేమియా దినోత్సవ సందర్భంగా టిఎస్‌సి సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ కూరపాటి ప్రదీప్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తలసేమియా దినోత్సవ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. చిన్నారులతో సరదాగా మంత్రి గడిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిన్నారులకు తినిపించారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ తలసేమియా వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ వ్యాధి గల చిన్నారులకు నిరంతరం రక్తం ఎక్కించాల్సిన అవసరం ఉంటుందన్నారు. తలసేమియా చిన్నారుల కోసం టిఎస్‌సి ఆధ్వర్యంలో డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్‌జావిద్, కార్పొరేటర్ కమర్తపు మురళి, నాయకులు చావా నారాయణరావు, రావూరి సైదబాబు, పాలకుర్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# దస్తగిరి మృతికి మంత్రి తుమ్మల నివాళి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** దస్తగిరి మృతి పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నివాళులర్పించారు. బుధవారం ఖమ్మం ఖిల్లాలో వారి స్వగృహంలో ఉంచిన దస్తగిరి పార్థివ దేహాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఉన్నత విద్యను అభ్యసించి జిల్లా కోర్టులో టైపిస్టుగా తన జీవితాన్ని ప్రారంభించిన దస్తగిరి న్యాయవాదులకు ఎప్పుడు అందుబాటులో ఉండేవారని మంత్రి తుమ్మల తెలిపారు. ఎవరిని నొప్పించక అందరికి అందుబాటులో ఉండే దస్తగిరి మృతి చెందడం బాధాకరమన్నారు.

# విద్యుత్ షాక్‌తో ఆవు మృతి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** విద్యుత్ షాక్‌తో ఆవు మృతి చెందిన సంఘటన రఘునాథపాలెం మండల పరిధిలోని చింతగుర్తి గ్రామంలో చోటు చేసుకుంది. మంగళవారం సాయంత్రం వచ్చిన గాలి దుమారానికి గ్రామానికి చెందిన గోర్ల వెంకటేశ్వర్లు పొలంలో కరెంటు తీగల మీద చెట్టు పడి తీగలు తెగి కిందపడ్డాయి. ఈ క్రమంలో బుధవారం అదే గ్రామానికి చెందిన లింగనబోయిన రామయ్యకు చెందిన ఆవు మేతకు వెళ్లి ప్రమాదవశాత్తు ఆ తీగ తగిలి విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది. ఆవు విలువ రూ. 75వేలు ఉంటుందని రైతు వాపోయాడు. ప్రభుత్వం రైతు రామయ్యను ఆదుకోవాలని మాజీ సర్పంచ్ మెంటెం రామారావు కోరారు. ఘటన స్థలాన్ని పంచాయితీ కార్యదర్శి బాషా, విద్యుత్ సిబ్బంది సందర్శించి ప్రమాద వివరాలను సేకరించారు.

# మానుకోట గడ్డ.. కాంగ్రెస్ అడ్డ



**ప్రజాపక్షం/కరకగూడెం:** మానుకోట గడ్డ కాంగ్రెస్ అడ్డ అని, ఉపాధి హామీ పథకం తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ అన్నారు. బుధవారం కరకగూడెం మండలం పినపాక నియోజకవర్గం శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు గొల్లగూడెం చొప్పాలా తుమ్మలగూడెం గ్రామ పంచాయతీలలోని గ్రామీణ ఉపాధి హామీ పథకం పని చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలను క్లుప్తంగా వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాం నాయక్ హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎర్ర సురేష్, సిపిఎం మండల కార్యదర్శి కొమరం కాంతారావు, తోలెం అప్పారావు, అంబోజు నరేష్, నాయకులు, కార్యకర్తలు, యువకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీలపై నిలదీయండి



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** ఓట్ల కోసం గ్రామాల్లోకి వచ్చే కాంగ్రెస్ నాయకులను ఎక్కడికక్కడ నిలదీయాలని, ఎన్నికల హామీలను విస్మరించడంపై సమాధానం చెప్పించాలని అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకురాలు వగ్గెల పూజ డిమాండ్ చేశారు. బుధవారం చంద్రుగొండ మండలం తిప్పనపల్లి పంచాయితీలో ఉపాధి హామీ పథకం పనులు వద్దకు వెళ్లి ఎంపి నామా నాగేశ్వరరావును గెలుపును కాంక్షిస్తూ కూలీల వద్ద ఓట్లు ఆమె అభ్యర్థించారు. కారు గుర్తుపై ఓటు వేయాలని బ్యాలెట్ నమూనాతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి కొణకండ్ల వెంకటరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దారా వెంకటేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ రామిశెట్టి సరళ, సీనియర్ నాయకులు గాదె లింగయ్య, సూర వెంకటేశ్వరరావు, మేడా మోహన్‌రావు, సత్తి నాగేశ్వరరావు, మార్తి సత్యనారాయణ, గుగులోత్ రమేష్, కళ్లెం వెంకటేశ్వర్లు, సయ్యద్ గపార్ మియా, కావూరి రమేష్, అంచ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండాలి

**- జిల్లా కలెక్టర్ డా. ప్రియాంక ఆలా**




**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** వానా కాలం సమీపిస్తున్నందున రైతులకు సరిపడా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ప్రియాంక ఆలా సంబంధిత అధికారులను అదేశించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలో సాగకు విస్తీర్ణం అధారంగా పత్తి, మొక్కజొన్న, మిర్చి విత్తనాలు అందుబాటులో ఉండాలని, విత్తనాల కోరత లేకుండా చూడాలన్నారు. పత్తి విత్తనాల గరిష్ట అమ్మకపు ధర రూ.864కి ఒక ప్యాకెట్ చొప్పున మాత్రమే అమ్మాలని ఆదేశించారు. నకిలీ విత్తనాల అమ్మకాలు జరిగితే సంబంధిత డీలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు అవగాహన కార్యక్రమాలను వ్యవసాయాధికారులు నిర్వహించాలని అన్నారు. వానా కాలంలో సాధారణ వర్షపాత నమోదు అవకాశాలు ఉన్నాయని, దీంతో సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉందని, విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లాలో పత్తి 2 లక్షల 16వేల 625 ఎకరాలు, మొక్కజొన్న 60 వేల ఎకరాల్లో సాగు ప్రణాళిక ఉందని తెలిపారు. డీలర్లు విత్తనాలు అమ్మేటప్పుడు రైతులకు తప్పని సరిగా రశీదు ఇవ్వాలన్నారు. లూజు సంచుల్లో, గుడ్డ సంచుల్లో విత్తనాలను రైతులు కొనుగోలు చేయరాదన్నారు. జిలాల్లో ఉపాధి హామీ పథకంలో చెరువుల పూడిక తీత మట్టిని పంట చేలకు ఉపయోగించుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయాధికారి బాబూరావు, జిల్లా ఉధ్యన, పట్టు పరిశ్రమల అధికారి సూర్యనారాయణ, సహకార శాఖాధికారి ఖుర్షీద్, డివిజన్ స్థాయి వ్యవసాయ సంచాలకుల, మండల వ్యవసాయ అధికారులు మరియన్న, విత్తనాలు, ఎరువుల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నగదును సమర్ధవంతంగా అరికట్టాలి : ఎస్పి

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** అక్రమ నగదు, మద్యం రవాణాను సమర్ధవంతంగా అరికట్టాలని ఎస్ఠి రోహిత్ రాజ్ ఆదేశించారు. ఈ మేరకు ఆయన ఇల్లెందు సబ్ డివిజన్‌లోని అంతర్జిల్లా చెక్ పోస్టులను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలింగ్ పూర్తయ్యేంత వరకు అప్రమత్తంగా ఉండాలని, ఓటర్లను ప్రలోభపెట్టే విధంగా జరిగే నగదు, మద్యం అక్రమ రవాణా జరగకుండా అరికట్టాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియ మొత్తం సజావుగా సాగేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. అనంతరం ఇల్లెందు పోలీస్ స్టేషన్‌కు చేరుకుని పోలింగ్ స్టేషన్ల రూట్ మ్యాప్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా ప్రజలంతా తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకొనేలా పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఇల్లందు డిఎస్‌పి చంద్ర భాను, సిఐ కరుణాకర్, ఎస్‌బి ఎస్ఐ నాగరాజు, ఏఎస్ఐ సందీప్ తదితరులు పాల్గొన్నారు.




# నామ గెలుపే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రచారం

**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** ఖమ్మం పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు గెలిపే లక్ష్యంగా బిఆర్ఎస్ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. మండల పరిధిలోని తిప్పారెడ్డి గూడెం గ్రామం లో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఉన్నం వెంకటేశ్వర్లు ఆధ్వర్యం లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ నామ నాగేశ్వరరావుని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని ఆర్ గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకున్నారని ఓట్లు వేసి గెలిపించిన ప్రజల్ని నిలువునా ముంచారని ఆయన దుయ్యబట్టారు. మరోసారి మాయమాటలు చెప్పి పార్లమెంటు ఎన్నికల్లో ఓట్లు దండుకునేందుకు చూస్తున్నారని ప్రజలు ఇంకోసారి కాంగ్రెస్ పార్టీని నమ్మే ప్రసక్తి లేదని ఆయన వివరించారు. వేసవిలో చెరువుల్లో నీరు తగ్గిన తర్వాత చెరువులను మిషన్ కాకతీయ ద్వారా పునర్ధరించి పూడికలు తీయడం ద్వారా వర్షాకాలం సమయంలో చెరువునిండా వర్షపు నీరు చేరి భూగర్భ జలాలు పెరిగేవని ఇప్పుడు ఆ పరిస్థితి లేదని కాంగ్రెస్ ప్రభుత్వం చెరువుల జోలికి వెళ్ళట్లేదని విమర్శించారు. ఈ ప్రాంతంలో తీవ్రంగా నీటి ఎద్దడి ఉన్నప్పుడు నామ ట్రస్టు ద్వారా ట్యాంకర్లతో మంచినీటి ని సరఫరా చేసి ప్రజలను ఆదుకున్నారని అలాంటి మనసున్న నామ నాగేశ్వరరావు కు అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వేల్పుల సైదులు కంభంపాటి సుధాకర్ తాతా నాగేశ్వరరావు, అచ్చా బాబు, సంగు ఐలయ్య, సంగు మల్లిబాబు, సంగే పొంగు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# వైరా మున్సిపాలిటీలో ఇంటింటా బిఆర్ఎస్ ప్రచారం





**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలో 9,5,2,314 వార్డుల్లో ఖమ్మం బిఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థి నామా నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ బిఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 9వ వార్డులో విలాసాగరం నరేష్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విలాసాగరం నరేష్ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి ఎంపి అభ్యర్థిగా కెసిఆర్ ఆశీస్సులతో పోటీ చేస్తున్న నామా నాగేశ్వరరావును గెలిపించాలని అన్నారు. 5వ వార్డులో కౌన్సిలర్ మాదినేని సునీత ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి నామా నాగేశ్వరరావును కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అన్నారు. మూడో వార్డులో బిఆర్ఎస్ శ్రేణులు జోరుగా ప్రచారం నిర్వహించారు. 2వ వార్డులో వల్లెపు రాము, బత్తుల వెంకటేష్, బత్తు లలింగారావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అందరూ ఓటుహక్కును వినియోగించుకోవాలి

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి డా.ప్రియాంక ఆలా సూచించారు. బుధవారం డిఆర్‌డిఓ, మెప్మా సంయుక్త ఆధ్వర్యంలో ఓటర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా స్వామ్యంలో ఓటు ఎంతో విలువైందని, సమర్థవంతమైన నాయకులను ఎన్నుకునేందుకు ఓటు ఒక్కటే ఆధారమని చెప్పారు. పోలింగ్ నిర్వహించే మే 13వ తేదీని సెలవు దినంగా ప్రకటించినట్లు చెప్పారు. డబ్బు, మద్యంకు ఎవ్వరూ లొంగరాదని సూచించారు. ఈ సందర్భంగా 100 మంది మహిళలతో ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లా, మండల సమాఖ్య, మెప్మా మహిళలు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. అనంతరం పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ విద్యా చందన, విజేత, గన్యా, రాజేష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# మెచ్చా, తాటి విస్తృత ప్రచారం

**ప్రజాపక్షం/దమ్మపేట:** టిఆర్ఎస్ పార్టీ లోక్ సభ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపు కోసం మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు విస్తృత ప్రచారం చేపట్టారు. ప్రచారంలో భాగంగా బుధవారం మందలపల్లి, దమ్మపేట గ్రామాలలో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి బూటకపు హామీలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, తెలంగాణాకు అన్యాయం చేస్తున్న బీజేపీ పార్టీలకు బుద్ధి చెప్పి ప్రజాప్రక్షాన తెలంగాణ వాణి వినిపించాలంటే కారు గుర్తుపై ఓటు వేసి నామా నాగేశ్వరరావును భారీ మెజారిటీ తో గెలిపించుకోవాలని కోరారు. అనంతరం ఎండలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు కూల్ డ్రింక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గారపాటి సూర్యనారాయణ, రావు జోగేశ్వరరావు, ధారా యుగంధర్, దేవరపల్లి అజయ్ కుమార్, షేక్ బుడే, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# హామీలు నెరవేర్చని మోడిని ఓడిద్దాం

**ప్రజాపక్షం/కొణిజర్ల :** గత ఎన్నికల్లో బిజేపి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మళ్లీ ఓట్లకోసం వస్తున్నారని హామీలు నెరవేర్చని మోడిని ఓడిద్దాం అని సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ వైరా డివిజన్ నాయకులు పాశం అప్పారావు అన్నారు. మండల పరిదిలోని ఎల్లన్ననగర్‌లో బధవారం ప్రజాస్వామిక , లౌకిక , ప్రజాతంత్ర హక్కులకోసం నిలబడదాం అని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర కమిటి ముద్రించిన కరపత్రాలను గ్రామంలో పంచుతు ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు గత ఎన్నికల్లో ధరలు తగ్గిస్తామని హామితో అధికారంలోకి వచ్చిన బిజేపి పెట్రోల్ ధర రూ 110 లు డీజిల్ ధర రూ 100 లు , గ్యాస్ ధర రూ 1100 లు తోపాటు నిత్యావసర సరుకుల ధరలను కూడా విపరీతంగా పెంచి పేదప్రజల పై పెనుభారం మోపారని విమర్శించారు. అవినీతిని రూపుమాపుతామని , సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఇచ్చిన హామీలు ఏఒక్కటి నెరవేర్చలేదని అన్నారు. మతం పేరుతో ప్రజలను రెచ్చగొట్టడం సిగ్గుచేటని అన్నారు. ఆర్ఎస్ఎస్ , ఎన్డీఏ శక్తులను ఓడించి ఇండియాకూటమి అభ్యర్థిని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొణిజర్ల మండల కార్యదర్శి తడికమళ్ల సీతారాములు , వైరా డివిజన్ నాయకులు జి శివ , జి సోములు , జి లక్ష్మణ్ , ఆర్ కృష్ణ , గ్రామశాఖ కార్యదర్శి యత్తర రమేష్ , జి బాబు , జి నరసింహారావు , జి వెంకన్న , ఆర్ శ్రీను , మహిళాసంఘం , యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.



# బిజెపికి ఓటు వేస్తే రిజర్వేషన్లు రద్దు అవుతాయి

**ప్రజాపక్షం/వైరా:** వైరాలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బుధవారం ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి మాట్లాడాతూ బిజెపికి ఓటు వేస్తే రిజర్వేషన్ రద్దు అవుతాయని మందా కృష్ణమాదిగ మాదిగలను బిజెపికి ఓటు వేయిస్తానని అమ్ముడుపోయారని యద్దేవ చేశారు. నిజమైన అంబేద్కర్ ఇష్టమైతే బిజెపికి ఎందుకు కొమ్ముకాస్తున్నారని దళిత, గిరిజన వ్యతిరేక పార్టీ బిజెపి అని వారన్నారు. దేశప్రధాని రాహుల్‌గాంధిగా చూడాలని 90% ప్రజలు కాంగ్రేస్ వైపు మొగ్గు చూపుతున్నారని వారు తెలిపారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పార్లమెంటు అభ్యర్ధి రామసహాయం రఘురాంరెడ్డికి మాదిగలంతా మద్దతు తెలుపుతున్నామని మాదిగ అంతా కాంగ్రేస్ పార్టీకి ఓటు వేయాలని వారుసూచించారు. మాదిగలకు 12% రిజర్వేన్ కల్పిస్తారని ఆరు గ్యారంటీలకు ప్రజల్లోకి తీసుకెళ్లి ఓటు వేయించాలని వారు అన్నారు. విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రేస్ నాయకులు ఒకలగడ్డ చంద్రశేఖర్, వైరా మార్కెట్ కమిటీ డైరెక్టర్ వేల్పుల మురళి, యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు పమ్మి అశోక్, గరికపాడు సొసైటీ డైరెక్టర్ మెరుగు రత్నం రాజు, ముసలిమడుగు మాజీ ఎంపిటిసి తడికమళ్ళ నాగేశ్వరరావు, తాటిపూడి ఉప సర్పంచ్ మన్యం సత్యానందం, మోదుగు రాజు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వైరాలో రఘురాంరెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు.



# రాజ్యాంగ స్ఫూర్తికి ప్రమాదకరం మోడీ

**-మతోన్మాద బిజెపిని ఓడిస్తేనే దేశానికి రక్షణ**
**-రఘురాంరెడ్డిని గెలిపించాలని సిపిఐ విస్తృత ప్రచారం**





**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** రాజ్యాంగ స్ఫూర్తికి ప్రధాని మోడీ అత్యంత ప్రమాదకరమని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్‌కె జానిమియా తెలిపారు. సిపిఐ, సిపిఎం బలపర్చిన ఖమ్మం పార్లమెంటు నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం ఖమ్మం నగరంలోని మార్కెట్, బస్‌డిపో, బైపాస్ రోడ్డులో సిపిఐ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంచుతూ హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా జానిమియా మాట్లాడుతూ మతోన్మాద కార్పొరేట్ బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించితేనే దేశానికి రక్షణ, ప్రజాస్వామ్యం పరిరక్షించబడుతుందని తెలిపారు. పదేళ్ల మోడీ నేతృత్వంలోని బిజెపి పాలనలో ప్రజల సంక్షేమాన్ని గాడికి వదిలి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందన్నారు. రైతులు మొదలు సామాన్య ప్రజలు కష్టాలతోనే కాలం వెళ్లదీశారన్నారు. మరల బిజెపి గద్దెనెక్కితే దేశం అదోగతి పాలవుతుందని, ప్రజా, కార్మిక, రైతు, ఉద్యోగ చట్టాలను తీసుకు వచ్చి సామాన్యులు బతికే పరిస్థితి లేకుండా చేస్తుందన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఓటే ఆయుధంగా మలుచుకుని బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఏ కష్టమొచ్చినా తీర్చేందుకు సిపిఐ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి గుర్తు హస్తం గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, రావి శివరామకృష్ణ, తోట రామాంజనేయులు, మేకల శ్రీనివాసరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, సిపిఐ జిల్లా సమితి సభ్యులు యానాలి సాంబశివరెడ్డి, తాటి నిర్మల, సైదా, మేకల రవి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం అభివృద్ధి చెందాలంటే బిజెపిని గెలిపించండి

**-ఎయిర్ పోర్టు సహా భారీ పరిశ్రమలు**
**-కాంగ్రెస్ చేతిలో మోసపోకండి**
**-బిజెపి ఎంపి అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు**



**ప్రజాపక్షం/ ఖమ్మం :** కొత్తగూడెం ప్రాంతం అభివృద్ధి చెందాలంటే బిజెపిని గెలిపించడం ఒక్కటే మార్గమని బిజెపి ఎంపి అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దేశం మోడీ నాయకత్వంలో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని అందులో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు ఉండాలంటే కమలం గుర్తుకు ఓటేయాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. బుధవారం కొత్తగూడెం పోస్టాఫీసు సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి బస్తర్ రాజు, కమలచంద్ర బంజ్‌దేవ్ లతో కలిసి పూలమాలలు వేసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఎంపి అభ్యర్థి ర్యాలీ నిర్వహిస్తూ పలు చోట్ల కిందకు దిగి వ్యాపారులను ముఖ్యంగా చిరు వ్యాపారులతో పాటు ఇండ్లలోకి వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వినోద్‌రావు మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలో పెద్ద ఆర్థిక శక్తిగా ఎదుగుతుందంటే దానికి కారణం ప్రధాని మోడీయే అన్నారు. బిజెపిని గెలిపిస్తే కొత్తగూడెంకు ఐటి హబ్‌తో పాటు పరిశ్రమల పరంగా పునర్ వైభవానికి కృషి చేస్తానని ముఖ్యంగా సింగరేణి విస్తరణకు పాటుపడతానన్నారు. దేశంలో కరోనా ఇతర సంక్షోభాలు వచ్చినా బిజెపి పాలన దేశాన్ని కాపాడిందన్నారు. ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని వినోద్‌రావు హామీ ఇచ్చారు. బస్తర్‌రాజు, బంజ్‌దేవ్ మాట్లాడుతూ గత పార్లమెంటు ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీలకు అవకాశం ఇచ్చారని ఈసారి బిజెపికి అవకాశం ఇవ్వాలన్నారు. వినోదరావు తన మిత్రుడని ఆయనను గెలిపిస్తే ప్రతి ఇంటికి ఓ పథకాన్ని అందించి మీకు దన్నుగా నిలుస్తారన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్, సీనియర్ నాయకులు జివికె మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ నిబంధనల మేరకు ఎఫ్‌సిఐకి బియ్యం అందించాలి

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** 2023 24 సంవత్సరం ఖరీఫ్ మిల్లింగ్ కొరకు కేటాయించిన ధాన్యాన్ని సిఎంఆర్ నిబంధనల మేరకు ఎఫ్‌సిఐకి బియ్యం అందించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ చాంబర్‌లో రైస్ మిల్లర్లు, ఎఫ్‌సిఐ అధికారులతో అదనపు కలెక్టర్ సిఎంఆర్ రైస్ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎంఆర్ బియ్యం తరలింపులో ఎదురవుతున్న ఇబ్బందుల గురించి చర్చించారు. రైస్ మిల్లర్లకు ఇవ్వవల్సిన గోనె సంచులు, ఎఫ్‌సిఐ వారి వద్ద బియ్యం దిగుమతి కొరకు సరిపడు స్థలం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈనెలాఖరుకు రైస్ మిల్లర్లందరూ ఇవ్వల్సిన బియ్యం ఎఫ్‌సిఐకి అప్పగించాల్సిందిగా అదనపు కలెక్టర్ ఆదేశించారు.

# రఘురాంరెడ్డి గెలుపు కోసం సిపిఐ విస్తృత ప్రచారం





**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం నుంచి సిపిఐ మద్దతుతో పోటీ చేస్తున్న రామసహాయం రఘురాంరెడ్డి గెలుపు కాంక్షిస్తూ కొత్తగూడెం పట్టణం, చుంచుపల్లి, లక్ష్మీ దేవిపల్లి మండలాల పరిధిలో బుధవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి ప్రచార కరపత్రాలు, కాంగ్రేస్ హామీల గ్యారంటీ కార్డులు, గుర్తులు పంపిణీ చేస్తూ రఘురాంరెడ్డిని గెలిపించాలని కోరారు. ఏడో రోజు ప్రచార కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్‌పాషా మాట్లాడుతూ మతోన్మాదంతో దేశాన్ని విచ్చిన్నం చేస్తున్న బిజెపి గెలుపును అడ్డుకొని తీరుతామని, పదేళ్ళ బిజెపి పాలనలో పేద, మధ్యతరగతి వర్గాలకు ఒరిగిందేమి లేదని, కేవలం ఆదాని, అంబాని కార్పొరేట్ పెట్టుబడిదారులకు మాత్రమే మోడీ ఊడిగం చేశాడని విమర్శించారు. కాంగ్రేస్ అభ్యర్థి రఘురాంరెడ్డిని గెలిపించే బాధ్యతను సిపిఐ మోస్తుందని, లక్షకు పైగా మెజారిటీని అందిస్తామని స్పష్టం చేశారు. ప్రచార కార్యక్రమంలో నాయకులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, గెడ్డాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, పొలమూరి శ్రీనివాస్, యూసఫ్, గడ్డం ప్రభాకర్, పల్నాటి ప్రశాంత్, గొనె సురేష్, నిమ్మాడ్డ వెంకటేశ్వర్లు, కిలారు ప్రసాద్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కనకయ్య కుటుంబాన్ని పరామర్శించిన లింగాల



**ప్రజాపక్షం/బోనకల్:** మండలంలోని కలకోట గ్రామానికి చెందిన యంగల కనకయ్య తండ్రి యంగల సామేలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం జడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు కలకోట గ్రామంలోని యంగల కనకయ్య, కుటుంబ సభ్యలను పరామరించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ముందుగా యంగల సామేలు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కనకయ్య కుటుంబాన్ని పరామర్శించి నివాళులర్పించిన వారిలో ఆయన వెంట చావా హన్మంతరావు, ఇటికల శ్రీను, తోటపల్లి కృష్ణ, అబ్బూరి బాబు తదితరులున్నారు.

# విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి



**ప్రజాపక్షం/బోనకల్:** మండలంలోని కలకోట గ్రామానికి చెందిన పెరుమాలపల్లి బాబుకు చెందిన పాడి గేదే బుధవారం 11 కెవి విద్యుత్ వైర్‌లు తగిలి అక్కడిక్కడే మృతి చెందింది. విద్యుత్ తీగల నేలపై రెండు అడుగులు ఎత్తులో ఉండడంతో గేదే మృతి చెందిందని, విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ సంఘటన బాధితులు ఆరోపిస్తున్నారు. ఎన్నిసార్లు విద్యుత్ సిబ్బందికి, విద్యుత్ అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాడిగేదే విలువ రూ.1 లక్ష ఉంటుందని జీవనాధరమైన గేదే మృతి చెందడం వల్ల వారి కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల పాలవుతుందని, ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం ఇవ్వాలని కోరారు.

# ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని ఈనెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికలు ఏర్పాటుపై ఎంపీడీవో ఆధ్వర్యంలో పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో అధికారులకు సిబ్బందికి భోజనాలు ఏర్పాటు సౌకర్యం, విద్యుత్, కుర్చీలు, ర్చీలు, మంచి నీరు ప్రధమ చికిత్స కేంద్రం లాంటి సౌకర్యాలు ఏర్పాటు కొరకు ఐసిడిఎస్, ఐకెపి, పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్యశాఖ ,ఉపాధి హామీ, జల వనరుల శాఖ, రోడ్లు, భవనాలు శాఖ ,రెవెన్యూ తదితర శాఖ అధికారులు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలింగ్ రోజున అధికారులకు సిబ్బందికి ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సిబ్బందికి ఎంపీడీవో చంద్రశేఖర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ కృష్ణకుమారి, ఈజిఎస్ ఏపీవో హేమమాలిని, వైద్యాధికారులు నవ్య కాంత్, తభసుం, ఐకెపి ఎపిఎం వెంకట రామారావు, పలు శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# హోమ్ ఓటింగ్ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ 96% పూర్తి



**ప్రజాపక్షం/కల్లూరు:** సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని హోం ఓటింగ్ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ శాతం 96% పూర్తయినట్లు కల్లూరు ఆర్డీవో రాజేంద్ర తెలిపారు. సత్తుపల్లి, వేంసూరు ,పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండలాల పరిధిలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న ఓటింగ్ సరళి ఇంటింటికి వెళ్లి 40 శాతం పైగా ఉన్న దివ్యాంగులు ఓట్లు పోలింగ్ 96% పూర్తి చేయడం జరిగిందని అదేవిధంగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లు కూడా 80 శాతం పైగా పూర్తయినట్లు ఆర్డీవో తెలిపారు. గత వారం రోజులుగా నిర్వహిస్తున్న పోలింగ్‌ను పూర్తిస్థాయిలో మండల స్థాయి అధికారులు ప్రశాంతంగా ఓటింగ్ను పూర్తి చేసినట్లు ఆర్డిఓ తెలిపారు. సహకరించిన ఓటర్లకు ధన్యవాదములు తెలిపారు.

# మోడీది అరాచక పాలన : రేణుకాచౌదరి

**-గెలిపిస్తే అభివృద్ధికి పాటుపడతా : రామసహాయం**



**ప్రజాపక్షం/ ఖమ్మం :** బిజెపి పాలన అరాచక పాలన అని మరోమారు బిజెపి గెలిస్తే దేశం నష్టపోతుందని రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ వస్తే హిందువుల తాళిబొట్టు తీస్తారని దిగజారిన విమర్శలు చేస్తున్నారని ఇది కేవలం మత విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలని ఆమె తెలిపారు. శ్రీశ్రీ హోటల్‌లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ గెలుపే దేశానికి రక్ష అన్నారు. మరోమారు బిజెపి గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చే ప్రమాదం ఉందని అన్ని వర్గాల ప్రజలు దీనిని గమనించి చేతి గుర్తుకు ఓటేసి రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయాలన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న రామసహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ తనను గెలిపిస్తే ఐదేండ్ల పాటు ఖమ్మం ప్రజలకు సేవ చేసుకుంటానని ఆ అవకాశాన్ని కల్పించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేస్తే ప్రజలకు మేలు జరుగుతుందని బిజెపికి ఓటు వేస్తే ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయని ఆయన తెలిపారు. కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు, స్వర్ణకుమారి, బాలసాని లక్ష్మి నారాయణ, ముదిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ఎకె రామారావు తదితరులు పాల్గొన్నారు.